
మిగతా 2లో

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇందిరమ్మ చీరల పంపిణీ




సోమవారం 24 నవంబర్ 2025 | పేజీలు : 10

# తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఆర్థిక చైతన్యం దిశగా అడుగులు

- తామూ సాధిస్తామనే పట్టుదల మహిళల్లో పెరిగింది
- పేదవారి అభ్యున్నతి కోసం ఉక్కు మహిళ ఇందిరమ్మ ఎనలేని కృషి
- ఇందిరా మహిళా శక్తి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తుంది.
- గత ప్రభుత్వం మహిళా సంఘాలను పూర్తిగా విస్మరించింది
- ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా మహిళలు తీసుకుంటున్న లోనులకు వడ్డీ కాంగ్రెస్ సర్కారు చెల్లిస్తుంది
- పావలా వడ్డీ, వడ్డీ లేని రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం
- రూ.480 ఖరీదు చేసే నాణ్యమైన చీరలు మహిళలకు అందజేస్తున్నాం
- రేషన్ కార్డులో పేరు ఉండి 18సం.లు నిండిన ప్రతి మహిళకు చీరలు అందజేస్తాం
- మహిళల ఆశీస్సులు ఎల్లవేళలా మా ప్రభుత్వంపై ఉండాలి
- అందోలులో జరిగిన చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి దామోదర



మిగతా 2లో


మిగతా 2లో

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని వెల్లడి

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చిన నిర్మలా జగ్గారెడ్డి

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇందిరమ్మ చీరల పంపిణీ

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 23:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిడి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా భారతదేశం దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జ్ఞాపకార్థం చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు,ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో పాటు జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి,మాజీ ఎంపిటిసి సభ్యులు దొంతి రెడ్డి నర్సింహారెడ్డి,తదితరులు ఉన్నారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లావణ్య మాధవ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆయన అన్నారు,పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు సంక్షేపతకాలు అమలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు,రానున్న రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని మా లావణ్య మాధవరెడ్డి అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి దొంతి రెడ్డి నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**సంగారెడ్డి, నవంబర్ 23, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
మాట ఇస్తే, ఆ మాట తప్పకుండా నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ తత్వమని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా ఆదివారం సంగారెడ్డి కలెక్టరేట్లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ. మంత్రి దామోదర్ రాజానర్సింహతో కలిసి ఆమె పాల్గొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం వారిని ఉద్దేశించి టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగితే ఆ ఇల్లు బాగుపడుతుంది. ఆ దేశం అన్ని విధాలుగా ఎదుగుతుందని కాంగ్రెస్ పార్టీ నమ్ముతోంది. అందులో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కలిసి సంక్షేమ పథకాలు అన్నింటిలోనూ మహిళలనే లబ్ధిదారులుగా చేరుస్తున్నారని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు.

**తెలంగాణలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం అందుబాటులోకి తెచ్చామన్న నిర్మలా జగ్గారెడ్డి**

ఇందిరమ్మ చీరలు కొందరికే పంపిణీ చేస్తారని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు సరికావన్నారు. ప్రతి మహిళకు చీర అందిస్తామన్నారు.

ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలన్నది ప్రజా ప్రభుత్వం లక్ష్యమని నిర్మలా జగ్గారెడ్డి స్పష్టం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మహిళలు తమ రాజకీయ చైతన్యం చాటాలన్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావాలన్నారు.

తాను టీజీఐఐసీ చైర్ పర్సన్ గా వున్నానని, పది నుంచి 15 మంది మహిళలు కలిసి పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పరిశ్రమల స్థాపనతో మహిళలు ఈ రంగంలోనూ రాణించేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఆర్థిక చైతన్యం దిశగా అడుగులు

**అందోలు, నవంబర్23, (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలో మహిళా మణులు ఆర్థిక చైతన్యం దిశగా అడుగులు వేస్తున్నారని, తాము ఏదైనా సాధించగలం అనే పట్టుదల మహిళల్లో పెరిగిందని ఆందోలులో జరిగిన చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి దామోదర అన్నారు. అందోలు నియోజకవర్గానికి సంబంధించి ఇందిరా మహిళా శక్తి పేరుతో సంగుపేట లక్ష్మీదేవి గార్డెన్ లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల సమావేశంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ పాల్గొని, మహిళల ఆర్థిక పురోగతిని ఉద్దేశించి ప్రసంగించారు. 'ఇందిరా మహిళా శక్తి' పేరుతో తెలంగాణ సర్కారు మహిళలను వివిధ రంగాల్లో ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళల ఆలోచన శక్తి పెరిగిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని ఆసరాగా చేసుకుని వివిధ రంగాలలో మహిళలు రాణిస్తున్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలు తీసుకుంటున్న లోన్లకు వడ్డీ కాంగ్రెస్ సర్కారు చెల్లిస్తుంది. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ స్కీం ను ప్రవేశపెట్టారని, తర్వాతి కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు కూడా ప్రారంభించి మహిళలను ప్రోత్సహించిందని అన్నారు. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలను పూర్తిగా విస్మరించి మహిళలను ఆదుకునే ప్రయత్నం చేయలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను పునరుద్ధరించామన్నారు. కేవలం సంగారెడ్డి జిల్లాకు సంబంధించి సుమారు 30 కోట్ల వడ్డీ రూపాలను కాంగ్రెస్ సర్కారు చెల్లించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సంగారెడ్డి జిల్లాలో పెట్రోల్ బంకులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వాటి ద్వారా నెలకు సుమారు 5 లక్షల రూపాయల ఆదాయం మహిళా సంఘాలు పొందుతున్నాయన్నారు. జిల్లాలో 30 ఆర్టీసీ బస్సులు మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడుపుతున్నారు.

ఒక్కో ఆర్టీసీ బస్సుకు మహిళా సంఘాలు ఆరు లక్షల చెల్లిస్తే ప్రభుత్వం 30 లక్షల గ్రాంట్ అందజేస్తుంది. స్కూల్ యూనిఫాంలో ద్వారా మహిళలకు సుమారు కోటీ 80 లక్షల రూపాయల ఆదాయం పొందుతున్నారు. మహిళలే నిర్వాహకులుగా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. డ్రోన్ వ్యవస్థ, సోలార్ ప్లాంట్స్, స్కూలు పిల్లల యూనిఫామ్ లు వంటి పనులన్నీ మహిళలే నిర్వహిస్తున్నారు. ఇలా అన్ని రంగాలలో మహిళలను ఆర్థికంగా పటిష్టపరిచేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని అన్నారు.

**మహిళలు ప్రణాళికలు రూపొందించుకోండి**

ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు మొదలెట్టిన తెలంగాణ మహిళా మణుల ఆలోచనలకు ప్రభుత్వం రూపు దిద్దుతుందని, జిల్లా సమాఖ్య ముందుకు వచ్చి ఏవైనా కొత్త పథకాలు రూపకల్పన చేసి కలెక్టర్ గారికి అందజేస్తే వాటి అమలు దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళల ఆర్థిక పురోభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. హైవేల వెంట ఏ ప్రాంతంలోనైనా సర్కారు భూమి ఉంటే మండల సమాఖ్యల ఆధ్వర్యంలో మహిళా సంఘాల వారు దరఖాస్తు పెట్టుకోండి. గొర్ల పెంపకం, పాల ఉత్పత్తి, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు వంటి ఏ పనులైనా నిర్వహించడానికి ముందుకు వస్తే కలెక్టర్ ద్వారా మీరు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మీ ఆలోచనలకు అనుగుణంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో పరిశ్రమలు నిర్వహించుకునేందుకు అనుమతినిస్తాం అన్నారు. అవకాశం ఉన్నచోట మహిళా సంఘాల నాయకులు కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

**నాణ్యమైన చీరల పంపిణీ**

రూ. 480 ఖరీదు చేసే నాణ్యమైన చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాకు ప్రస్తుతం సుమారు రెండు లక్షల చీరలు వచ్చినవి. ఇంకా సుమారు రెండు లక్షల చీరలు త్వరలో అందజేస్తాం. మహిళా సంఘాలలో సభ్యులుగా లేకపోయినా రేషన్ కార్డులో పేరు ఉండి 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలు అందజేస్తాం అన్నారు. కార్యక్రమంలో జిల్లా సమాఖ్య మహిళలు, నియోజకవర్గ పరిధిలోని మండల సమాఖ్య మహిళలు, వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కాగా రాంసాన్ పల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘం అధ్యక్షురాలు మహిళా సంఘాలకు భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నాం మహిళా సంఘాల కొరకు భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరగా.. ఈ ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలనలో ఉంది. తప్పకుండా మహిళలకు మేలు చేకూరేలా నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.



# పీ.హెచ్.సీ ని ఆకస్మిక తనిఖీ

## ఆన్లైన్లో నిర్వహణ. క్షయ, కుష్టు వ్యాధుల సమగ్ర సమాచారం పర్యవక్షణలో ఉండాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత్ రావ్

**కల్హే ర్. 23.నవంబర్. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని నిజాంపేట్ లో గల పీ.హెచ్.సీ కేంద్రంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత్ రావ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీ.హెచ్.సీలో డెలివరీలను తప్పనిసరిగా నిర్వహించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా రికార్డులు, రిజిస్టర్లు, ఫార్మసీ స్టోర్ను పరిశీలించి సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఎన్.సి.డీ, లెప్రసీ, టిబి సహా ప్రభుత్వ వైద్య ఆరోగ్య కార్యక్రమాలను నిరంతరం ఆన్లైన్లో అప్డేట్ చేయాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్, , ఫార్మసిస్ట్. జబ్బార్.లక్ష్మీ నారాయణ, అప్తాలమిక్ ఆఫీసర్ భాస్కర్ జట్ల, స్టాఫ్ నర్స్ సునీత, పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.

**మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వైద్యాధికారి**

డాక్టర్ వసంత్ రావ్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించడం జరిగింది.

# ఇందిరమ్మ చీరల పంపిణీ



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 23:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలను శివ్వంపేట మండలం లచ్చిరెడ్డి గూడెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి మహిళా స్వయం సంఘం అక్కాచెల్లెళ్లకు రేవంతన్న కానుకగా చీరలు పంపిణీ చేయడం జరిగింది,లచ్చిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ వార్డు మెంబర్ బి వెంకటేశం,ఆర్ జైపాల్ రెడ్డి,మాణిక్య రెడ్డి,లచ్చిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# గ్రామపంచాయతీలకు సర్పంచులు రాబోతున్నారు

**-సుమారు రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు**

**-స్థానిక సమస్యల పరిష్కార సారథులు వస్తున్నారంటూ సామాన్య ప్రజల హర్షం**



**అందోలు , నవంబర్23, (ప్రజాజ్యోతి):** సుమారు రెండేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు సర్పంచులు రాబోతున్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపొందగా తమ పార్టీ అభ్యర్థి గెలుపుతో పార్టీ రాష్ట్ర నాయకత్వం రెట్టించిన ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమవుతోంది. స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలు దక్కించుకొని పార్టీని రాష్ట్రంలో మరింత పటిష్టం చేసే దిశగా పావులు కదుపుతోంది. ప్రభుత్వ అంచనాలు ఏవైనా గ్రామపంచాయతీలకు సర్పంచులు లేక స్థానిక సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలుకు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ముందుకు సాగడం శుభపరిణామంగానే భావించాలి. ఎన్నికలు సజావుగా సాగితే స్థానికంగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చేందుకు తమ తమ గ్రామాలకు సారథులు త్వరలో అందుబాటులోకి వస్తారని సామాన్య ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆందోలు ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. రిజర్వేషన్లు 50 శాతం మించవద్దనే న్యాయస్థానాల నిబంధనతో ఇటీవల కేటాయించిన బీసీ రిజర్వేషన్లలో కొన్ని స్థానాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. కాగా ఎంపీడీవో కార్యాలయంలో అందోలు మండల గ్రామ పంచాయతీల వార్డు మెంబర్ లకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. రిజర్వేషన్లు ఖరారు కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పేరుతో ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తుంది



**గత ప్రభుత్వం మహిళా సంఘాలను పూర్తిగా విస్మరించింది**

**- ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా మహిళలు తీసుకుంటున్న లోనులకు వడ్డీ కాంగ్రెస్ సర్కారు చెల్లిస్తుంది**

**- పావలా వడ్డీ, వడ్డీ లేని రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం**

**- రూ.480 ఖరీదు చేసే నాణ్యమైన చీరలు మహిళలకు అందజేస్తున్నాం**

**- రేషన్ కార్డులో పేరు ఉండి 18సం.లు నిండిన ప్రతి మహిళకు చీరలు అందజేస్తాం**

**మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,**

తెలంగాణ రాష్ట్రంలో మహిళా మణులు ఆర్థిక చైతన్యం దిశగా అడుగులు వేస్తున్నారని,తాము ఏదైనా సాధించగలం అనే పట్టుదల మహిళల్లో పెరిగిందని శివ్వంపేట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవీన్ గుప్తా అన్నారు,శివ్వంపేట మండల కేంద్రంలో చీరల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు,ఈ సందర్భంగా నవీన్ గుప్త మహిళల ఆర్థిక పురోగతిని ఉద్దేశించి ప్రసంగించారు ఇందిరా మహిళా శక్తి' పేరుతో తెలంగాణ సర్కారు మహిళలను వివిధ రంగాల్లో ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళల ఆలోచన శక్తి పెరిగిందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని ఆసరాగా చేసుకుని వివిధ రంగాలలో మహిళలు రాణిస్తున్నారు.స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలు తీసుకుంటున్న లోన్లకు వడ్డీ కాంగ్రెస్ సర్కారు చెల్లిస్తుంది.దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ స్కీం ను ప్రవేశపెట్టారని, తర్వాతి కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు కూడా ప్రారంభించి మహిళలను ప్రోత్సహించిందని అన్నారు.కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలను పూర్తిగా విస్మరించి మహిళలను ఆదుకునే ప్రయత్నం చేయలేదన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను పునరుద్ధరించామన్నారు వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్,బీసుంది అంజయ్య,బిజిలిపురం సత్తయ్య, దావూద్ భాయ్,ప్రభు లింగం గౌడ్, దానబోయిన కృష్ణ,ఈసారపు రాజు గౌడ్ మెతుకు మల్లేష్,ఈసారిపు శ్రీనివాస్ గౌడ్,షేక్ అలీ,ఆంజనేయులు,సద్దాం, తదితర కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘం మహిళలు ఉన్నారు

# కొండాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పట్నం రాజు







## గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భముగా మహిళ వార్డు సభ్యుల కొరకు డ్రా పద్ధతి ద్వారా ఎన్నిక.. ఎంపీడీవో మహేశ్వరరావు

**కల్హే ర్. 23. నవంబర్‌ట ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మహేశ్వర్ రావు అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచాయతీలో మహిళ వార్డు సభ్యుల కోసం డ్రా పద్ధతి ద్వారా ఎన్నికలలో నిర్వహించడం జరిగింది. డ్రా లో వచ్చిన మహిళలకు వాడుగా వాడులను కేటాయించడం జరుగుతుందని వివరించడం జరిగింది తీశారు. మండలంలో మొత్తం 15 గ్రామ పంచాయతీలకు గాను 134 వార్డులు ఉన్నాయన్నారు. ఎంపీఓ కృష్ణ కుమార్,, మండలానికి చెందిన ప్రముఖ పార్టీ అధ్యక్షులు పార్టీ ప్రముఖులు పాల్గొనడం జరిగింది..

## రోడ్డు ప్రమాదంలో గాయపడి.. చికిత్స పొందుతూ మృతి

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. నర్సాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన కాశెట్టి సంతోష్ కుమార్ గుప్తా (44) సంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎమ్ఎన్ఆర్ ఆసుపత్రిలో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే ఈనెల 20న తన ద్విచక్ర వాహనంపై విధులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో హత్నూర మండల పరిధి మంగాపూర్ సమీపానికి రాగా ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి ఎదురుగా ఢీ కొట్టింది. దీంతో సంతోష్ తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తక్షణమే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కొరకు తాను విధులు నిర్వహిస్తున్న ఎంఎన్ఆర్ ఆస్పత్రిలో చేర్చారు. వైద్యుల నిర్లక్ష్యంతో చికిత్స పొందుతూ సంతోష్ శనివారం మృతి చెందాడు. దీంతో మృతుడి బంధుమిత్రులు ఆందోళనకు దిగారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

### ఉపాధ్యక్షులుగా హరిజన్ శేఖర్ ఏకగ్రీవంగా ప్రెస్ క్లబ్ కమిటీ నియామకం

### నూతన ప్రెస్ క్లబ్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి.**



కొండాపూర్ మండల పరిధిలో నిత్యం కలంతో పోటీపడి పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ నూతన మండల కమిటీని ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పట్నం రాజును అధ్యక్షుడిగా ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా హెచ్. శేఖర్ ను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా మన్సూర్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి. అనంతయ్య, జనరల్ సెక్రటరీగా వి.అనిల్, సహాయ కార్యదర్శులుగా ఎస్. రాజు, పి. శ్యాంప్రసాద్, కోశాధికారిగా జే. భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా శ్రీకాంత్ రెడ్డి, నర్సింలు, ప్రవీణ్, బాలరాజ్, రత్నం, అశోక్, సమియోద్దీన్ ఎంపికయ్యారు. నూతన కమిటీని టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో మీడియా అత్యంత శక్తివంతమైన ఆయుధం. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం. జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకుంటున్న పథకాలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. కొత్త కమిటీ ప్రజా సమస్యలను నిజాయితీతో వెలుగులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సిడిసీ చైర్మన్ రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, మాజీ ఎంపీటీసీ కిషన్ మాణిక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, మాజీ ఎంపీటీసీ కిషన్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, సిపిఎం కార్యదర్శి రాజయ్య, యూత్ అధ్యక్షుడు అశోక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, వినయ్ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కాముని రాజేశ్వర్ ఎన్నిక

**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 23:**

తెలంగాణ ఎయిడ్స్ కౌన్సిలర్ కంట్రోల్ యూనియన్ టి ఏ సి సి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాముని రాజేశ్వర్ ఎన్నికయ్యారు. శనివారం జరిగిన టిఏసిసియు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుగా బి.రమణా రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాముని రాజేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. రాజేశ్వర్ ప్రస్తుతం మెదక్ జిల్లా జనరల్ ప్రభుత్వాసుపత్రిలో ఎయిడ్స్ కాన్సిలర్ గా విధులు నిర్వ హిస్తున్నాడు గతంలో టి ఏ సి సి యు మెదక్ జిల్లా జిల్లా కార్యదర్శిగా అలాగే రాష్ట్ర కమిటిలో చురుకుగా పాల్గొనడం వల్లన అలాగే తెలంగాణ ఉద్యమంలో సైతం చురుకుగా పాల్గొన్నారు. కావున రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ ఎంపిక చేసినందుకు రాష్ట్ర నాయకత్వం కు కృతజ్ఞతలు తెలిపాడు.

**కాముని రాజేశ్వర్ ఎంపిక పట్ల పలువురు హర్షం**

టి జి ఓ రాష్ట్ర కార్యదర్శి ఏ సత్య నారాయణ జిల్లా ఆధ్యక్షులు దేవేందర్ రెడ్డి ఎస్టీయు ప్రెసిడెంట్ రాజగోపాల్ గౌడ్, లక్ష్మణ్, గోపి, సుధాకర్, నర్సింహం, ప్రశాంత్ నాయక్, శ్రీకాంత్, సాయి ప్రసాద్ లు రాజేశ్వర్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

